ప్రజాశక్తి
గురువారం 12 అక్టోబర్ 2023
5
విజయనగరం

పోడుభూముల సమస్యపై వినతి

ప్రజాశక్తి-విజయనగరం



డివిజి శంకరరావుకు వినతి అందిస్తున్న గిరిజనులు

పోడు భూముల సమస్యను పరిష్కరించాలని బుధవారం కొండకరకం, దేవుని కనపాక చెందిన గిరిజనులు రాష్ట్ర ఎస్‌టి కమిషన్ చైర్మన్ డివిజి శంకరరావుకు వినతిపత్రం అందజేశారు. సుమారు 200 గిరిజన కుటుంబాలు పోడు వ్యవసాయం నమ్ముకొని ఉన్నాయని వారు తెలిపారు. జగనన్న కాలనీ కోసం డి పట్టా భూములు తీసుకుని, మూడేళ్లయినా నేటికీ నష్టపరిహారం అందలేదని వారు వాపోయారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పోడు భూముల సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లానని హామీ ఇచ్చారు.

మౌలిక వసతుల కల్పనే ధ్యేయం

- వైద్య కళాశాలకు రూ.405 కోట్ల సహాయం
- జిల్లాలో వైద్య వసతుల కల్పనకు రూ.692 కోట్లు
- జలజీవన్ మిషన్ కింద రూ.177 కోట్లు
- నాబార్డు జనరల్ మేనేజర్ పి.జయకన్నన్
- వైద్య కళాశాల పనులపై సంతృప్తి

జెజిఎం కుళాయిని పరిశీలిస్తున్న నాబార్డు జిఎం జయకన్నన్

ప్రజాశక్తి-విజయనగరం

జిల్లాలోని గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం, విద్య, తాగునీటి సరఫరాకు సంబంధించి మౌలిక వసతులు కల్పించే ప్రాజెక్టులకు నాబార్డు పెద్ద ఎత్తున ఆర్థిక సహాయం అందిస్తున్నట్లు జనరల్ మేనేజర్ పి.జయకన్నన్ వెల్లడించారు. నగరంలోని గాజులరేగలో ప్రభుత్వ వైద్య కళాశాలను బుధవారం ఆయన పరిశీలించారు. ప్రిన్సిపల్ ఛాంబరులో వైద్య మౌలిక వసతుల సంస్థ అధికారులతో విజయనగరం, పార్వతీపురం మన్యం జిల్లాల్లో నాబార్డు ఆర్థిక సహాయంతో చేపడుతున్న ఆస్పత్రుల, వైద్య కళాశాలల నిర్మాణ పనులపై సమీక్షించారు. ప్రస్తుత స్థితిగతులను తెలుసుకున్నారు. పార్వతీపురం మన్యం జిల్లా కేంద్రంలో సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రికి రూ.49 కోట్లు ఇస్తున్నారని, ప్రస్తుతం పునాదుల స్థాయిలో నిర్మాణం ఉందని వైద్య మౌలిక వసతుల సంస్థ ఎస్‌ఇ శివకుమార్ వివరించారు. భద్రగిరి, సాలూరు, కురుపాంలో ఆస్పత్రుల నిర్మాణాలు వచ్చే రెండు మూడు నెలల్లో పూర్తి చేస్తామని ఎస్‌ఇ తెలిపారు. విజయనగరం జిల్లాలో ఎస్.కోట, గజపతినగరం ఆస్పత్రుల నిర్మాణ పనులు వచ్చే ఏడాది ఫిబ్రవరికి పూర్తిచేస్తామని చెప్పారు. నెల్లిమర్లలో వచ్చే నెలకు, బాడంగిలో డిసెంబరుకల్లా ఆస్పత్రుల నిర్మాణ పనులు పూర్తవుతాయని వివరించారు.

నాబార్డు సహాయంతో చేపట్టే పనులకు నిధుల విడుదల సమస్య లేదని, క్లెయిమ్ చేసిన మరుసటి రోజే విడుదల చేస్తామని జిఎం కన్నన్ చెప్పారు. అనంతరం వైద్య కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులతో నాబార్డు జిఎం ముచ్చటించారు.

అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ వైద్య కళాశాల ఏర్పాటుకోసం నాబార్డు ద్వారా రూ.405 కోట్లు అందజేస్తున్నట్టు చెప్పారు. డిసెంబరు 2024 నాటికి ఇక్కడి వైద్యకళాశాల నిర్మాణం పూర్తి కావలసి ఉందని, ఇప్పటికే 60 శాతం వరకు పనులు పూర్తయ్యాయని చెప్పారు. జిల్లాలో 121 అంగన్‌వాడీ భవనాలు, 123 పాఠశాల భవనాల నిర్మాణానికి కూడా నాబార్డు ఆర్థిక సహాయం అందజేస్తున్నట్లు తెలిపారు. జల్‌జీవన్ మిషన్ కింద గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరా పనుల కోసం రూ.177 కోట్లు అందిస్తున్నామని వివరించారు. జిల్లాలో 97 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం కలిగిన గిడ్డంగులను నిర్మించేందుకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల ద్వారా ఆర్థిక సహాయం అందించామని వెల్లడించారు. పర్యటనలో నాబార్డు కన్సల్టెంట్ తోట ప్రభాకరరావు, జిల్లా మేనేజర్ నాగార్జున, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ కె.పద్మలీల, వైద్య మౌలిక వసతుల సంస్థ ఇఇ ప్రసాద్, డిఇ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

జెజిఎం అమల్లో జిల్లా భేష్

చీపురుపల్లి మండలం రామలింగాపురం, పుర్రెయ్యవలస గ్రామాలను నాబార్డు బృందం సందర్శించింది. జల్‌జీవన్ మిషన్ కార్యక్రమంలో ఇంటింటికీ ఇచ్చిన కుళాయి కనెక్షన్లు, తాగునీటి సరఫరా, నాణ్యతను పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో నాబార్డు జిఎం జయకన్నన్ వారు మాట్లాడుతూ జల్ జీవన్ మిషన్ ద్వారా ఇంటింటికీ నీరు నిరంతరం కొనసాగాలంటే ప్రజల భాగస్వామ్యం చాలా అవసరమని తెలిపారు. కార్యక్రమంలో ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్‌ఇ బి.ఉమాశంకర్, ఇఇ ఎ.వి.ఎస్.రాజన్, చీపురుపల్లి డిఇఇ వై.గోవింద రావు పాల్గొన్నారు.

నేడు సామూహిక గృహప్రవేశాలు

- బొబ్బిలి ఐటిఐ కాలనీలో జిల్లా స్థాయి కార్యక్రమం
- జిల్లాలో 41,499 ఇళ్లు సిద్ధం : కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి-విజయనగరం, బొబ్బిలి

శృంగవరపుకోటలో జగనన్న కాలనీని పరిశీలిస్తున్న దివాన్ మైదీన్

పేదలందరికీ ఇళ్లు కార్యక్రమం కింద జిల్లాలో మంజూరైన వాటిలో తొలివిడతగా పూర్తయిన గృహాలను గురువారం ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి వర్చ్యువల్‌గా ప్రారంభించనున్నారు. సామర్లకోట నుంచి రాష్ట్రంలో నిర్మాణం పూర్తిచేసుకున్న 7 లక్షల ఇళ్లను ముఖ్యమంత్రి ప్రారంభిస్తున్నారు. అందులో జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో వివిధ గృహనిర్మాణ పథకాల కింద నిర్మించిన 41,499 ఇళ్లలో గృహప్రవేశాలు జరగనున్నాయి. జిల్లాలో పిఎంఎవై - వైఎస్ఆర్ అర్బన్ కింద నిర్మించిన 39,348 ఇళ్లలో, పి.ఎంఎవై - వైఎస్ఆర్ గ్రామీణ్ కింద నిర్మించిన 39 ఇళ్లలో, 2112 టిడ్కో ఇళ్లలో నేడు సామూహిక గృహప్రవేశాలు జరగనున్నట్లు కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి వెల్లడించారు. బొబ్బిలి పట్టణంలోని ఐటిఐ కాలనీలో గురువారం జిల్లాస్థాయిలో సామూహిక గృహప్రవేశాల కార్యక్రమంలో జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధులు పాల్గొని నిర్మాణం పూర్తయిన ఇళ్లను ప్రారంభించనున్నట్టు చెప్పారు.

జిల్లాలో పేదలందరికీ ఇళ్లు పథకం కింద ఒక్కో ఇంటి నిర్మాణానికి రూ.1.80 లక్షల చొప్పున ఇళ్ల నిర్మాణం కోసం ఇప్పటికే రూ.657.10 కోట్లు లబ్ధిదారులకు చెల్లించామని పీడీ వి.శ్రీనివాస్ వివరించారు.

సంక్రాంతికి 10 లక్షల ఇళ్ల నిర్మాణాలే లక్ష్యం

శృంగవరపుకోట : రాష్ట్ర వ్యాప్తంగా జగనన్న కాలనీలలో సంక్రాంతి నాటికి పది లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేయడమే లక్ష్యమని గృహ నిర్మాణ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ దివాన్ మైదీన్ అన్నారు. పట్టణంలోని పుణ్యగిరి రోడ్డులో జగనన్న కాలనీలో నిర్మాణాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఇప్పటివరకు 5.34 లక్షల ఇళ్ల నిర్మాణాలు పూర్తయినట్లు చెప్పారు. వీటిని సిఎం జగన్ ప్రారంభిస్తారని తెలిపారు. కాలనీల్లో 84 వేల కోట్లతో రోడ్లు, కరెంట్, మంచినీరు వంటి మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ఇంత పెద్ద ఎత్తున ఊర్లు నిర్మించడం మహా యజ్ఞం లాంటిదని, కాలనీలు పూర్తయితే యజ్ఞ ఫలితం లభిస్తుందని అన్నారు. కార్యక్రమంలో తహశీల్దార్ శ్రీనివాసరావు, హౌసింగ్ ఎఇ చినబాబు, విఆర్ఒ కన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ అవార్డుకు బొబ్బిలి వీణ నామినేషన్

విజయనగరం : వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్ అవార్డుకు బొబ్బిలి వీణ నామినేట్ అయింది. దీంతో ఇన్వెస్ట్ ఇండియా పరిశీలన బృందం గురువారం బొబ్బిలికి రానున్నట్లు జిల్లా చేనేత అధికారి మురళీకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం బొబ్బిలి సందర్శన, శుక్రవారం జిల్లా కలెక్టర్‌ను కలిసి వన్ డిస్ట్రిక్ట్ వన్ ప్రొడక్ట్‌లో భాగంగా బొబ్బిలి వీణ విశిష్టతపై చర్చిస్తారని తెలిపారు.

రాష్ట్ర జట్టుకు ముగ్గురు ఎంపిక

పిన్నింటి తపస్వి

విజయనగరం టౌన్ : క్రికెట్ రాష్ట్ర జట్టుకు జిల్లా క్రీడాకారులు ముగ్గురు ఎంపికయ్యారు. దేశవాళీ క్రికెట్ టోర్నీ సయ్యద్ ముస్తక్ అలీ టి20 టోర్నీలో పాల్గొనే రాష్ట్ర జట్టుకు విజయనగరం జిల్లా క్రికెటర్లు పిన్నింటి తపస్వి, ధీరజ్ కుమార్, ఎర్ర పృథ్వీరాజ్ ఎంపికయ్యారని జిల్లా క్రికెట్ అసోసియేషన్ కార్యదర్శి ఎంఎల్ఎన్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన ముగ్గురిని జిల్లా క్రికెట్ అసోసియేషన్ సభ్యులు, క్రీడాకారులు అభినందించారు.

హాకీ, హ్యాండ్‌బాల్ జట్ల ఎంపిక

విజయనగరం టౌన్ : స్థానిక రాజీవ్ క్రీడా ప్రాంగణంలో బుధవారం నిర్వహించిన అండర్-19 హాకీ, హ్యాండ్‌బాల్ జిల్లా జట్ల ఎంపికకు విశేష స్పందన లభించింది. హాకీ పోటీలకు 16 మంది బాలురు, 16 మందితో బాలికలతో జట్లు ఎంపిక చేసినట్లు అండర్-19 స్కూల్ గేమ్స్ కార్యదర్శి పివిఎల్ఎన్ కృష్ణ తెలిపారు. హ్యాండ్ బాల్ పోటీలకు 13 మందితో బాలురు జట్టు, 12 మందితో బాలికల జట్టును ఎంపిక చేశారు.

మౌనికకు జెడ్‌పి చైర్మన్ అభినందన

విజయనగరం టౌన్ : అండర్-20 విభాగంలో అంతర్జాతీయ స్థాయి టెన్నికాయిట్‌లో స్వర్ణ పతకం సాధించిన గరివిడి మండలానికి చెందిన రెడ్డి మౌనికను జెడ్‌పి చైర్మన్ మజ్జి శ్రీనివాసరావు అభినందించారు. బుధవారం జెడ్‌పి కార్యాలయంలో ఆమెను సత్కరించారు. జిల్లా పరిషత్తు నిధుల నుంచి విమాన ఛార్జీల నిమిత్తం ఆమెకు లక్ష రూపాయల ఆర్థిక సాయాన్ని అందించిన విషయం తెలిసిందే. బాలురుతో సమానంగా బాలికలు కూడా అన్ని రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు.

బాలికల భద్రతకు భరోసా కల్పిద్దాం

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు

ప్రజాశక్తి-విజయనగరం

బాలికల బంగారు భవిష్యత్తుకు, భద్రతకు భరోసా కల్పిద్దామని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్మన్ కేసలి అప్పారావు తెలిపారుక. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో విజయనగరంలో అన్ని శాఖల సమన్వయంతో ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా అప్పారావు మాట్లాడుతూ బాలికలకు పూర్తి స్థాయిలో విద్య, ఆరోగ్యానికి ప్రభుత్వం అధిక నిధులు మంజూరు చేస్తుందన్నారు. తద్వారా బాలికలు తమ ఉన్నత లక్ష్యాలను, శిఖరాలను చేరుకుంటారని తెలిపారు. సమాజంలో బాలికలను అన్ని రంగాలలో భాగస్వామ్యం చేసి వారి అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. బాలికలు అపరిచిత వ్యక్తులతో పరిచయం చేసుకోకూడదని, సామాజిక మాధ్యమాలకు, మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని కోరారు. ఏర్పరచుకొన్న లక్ష్యాలను సాధించడానికి నిరంతరం కృషి చేయాలని, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని సూచించారు. తల్లిదండ్రులు బాలికలతో నిరంతరం చర్చిస్తూ ఉండాలని, వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్ మీడియట్ బోర్డ్ ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి మజ్జి ఆదినారాయణ, జిల్లా బాలల సంరక్షణ విభాగం సిబ్బంది కెంగువ జయలక్ష్మి, యాళ్ల నాగరాజు, వెన్నెల సంధ్య, రెడ్డి సరస్వతి, తవిటినాయుడు, వెంకటరావు, అప్పారావు, వన్‌స్టాప్ సిబ్బంది సాయి విజయలక్ష్మి, చైల్డ్ లైన్ సిబ్బంది అరుణ్, అనిల్, మీనా, గౌరీ పాల్గొన్నారు.

ర్యాలీలో పాల్గొన్న చైర్మన్ కేసలి అప్పారావు, అధికారులు, విద్యార్థులు

బాల్య వివాహాల నిర్మూలనకు సమిష్టి కృషి

విజయనగరం : జిల్లాలో తక్కువ వయస్సులోనే వివాహాల సమస్య అధికంగా ఉందని, దీనిని నివారించేందుకు ప్రభుత్వం, స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో ప్రజల్లో పెద్ద ఎత్తున అవగాహన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉందని కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు. బాల్య వివాహాలపై కైలాస్ సత్యర్థి ఫౌండేషన్‌కు చెందిన భువన్ రిభు రచించిన వెన్ చిల్డ్రన్ హేవ్ చిల్డ్రన్ అనే పుస్తకాన్ని కలెక్టర్ బుధవారం తన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బాల్య వివాహాల నిరోధానికి కైలాస్ సత్యర్థి ఫౌండేషన్ చేస్తున్న కృషిని ప్రశంసించారు. కార్యక్రమంలో డిఆర్‌డిఎ పీడీ కళ్యాణ చక్రవర్తి, ఐసిడిఎస్ పీడీ శాంతకుమారి, బెజ్జిపురం యూత్‌క్లబ్ డైరెక్టర్ ఎం.ప్రసాదరావు, కోశాధికారి జి.అప్పలనాయుడు, ఫౌండేషన్ జిల్లా సమన్వయకర్త జి.ఝాన్సీరాణి, స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ జిల్లా మేనేజర్ గోవిందరావు పాల్గొన్నారు.

విజయనగరం టౌన్ : మహిళలను సంపూర్ణ ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దే బాధ్యతను ప్రతిఒక్కరూ తీసుకోవాలని కమిషనర్ ఆర్.శ్రీరాములు నాయుడు చెప్పారు. ఈ మేరకు బుధవారం ఇప్పిలి వీధిలోని 15వ నెంబర్ సచివాలయంలో మహిళల ఆరోగ్యం పట్ల సిబ్బంది తీసుకుంటున్న చర్యలు, నమోదు చేస్తున్న సర్వే వివరాలను ఆయన పరిశీలించారు. అప్పుడే పుట్టిన బిడ్డ నుండి నుండి ఐదేళ్లలోపు పిల్లల బరువు వివరాలను తెలుసుకోవాలని అంగన్వాడి, ఎఎన్ఎంలు, సచివాలయ సిబ్బందికి సూచించారు. సచివాలయ పరిధిలో ఓ మహిళ రక్తహీనతతో బాధపడుతుండడం గమనించామన్నారు. అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి, చర్యలకు వైద్యులకు సిఫార్సు చేస్తామన్నారు.

బాలికా సంరక్షణ కోసం ఉద్యమం

విజయనగరం టౌన్ : బాలికల సంరక్షణ కోసం జెవివి కృషి చేస్తున్నదని సమతా రాష్ట్ర కన్వీనర్ నిర్మల, జెవివి జిల్లా అధ్యక్షులు ఎంవిఎన్ వెంకటరావు తెలిపారు. జెవివి సమతా విభాగం ఆధ్వర్యాన విజయనగరం ఎస్‌టి బాలికల హాస్టల్లో ఏర్పాటుచేసిన సభలో వారు మాట్లాడారు. బాలికలకు రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని చెప్పారు. మహిళా ఆరోగ్యం, విద్య, పౌష్టికాహారం అందించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలన్నారు. తొలుత జెవివి జిల్లా నాయకులు అచ్చిబాబు సైన్సు మేజిక్ షో నిర్వహించి, ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం ఉమాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ప్రచారం చేస్తున్న టిడిపి నాయకులు

మిస్డ్‌కాల్ ఇవ్వండి.. మద్దతు తెలపండి

టిడిపి ఆధ్వర్యాన ప్రచారం

ప్రజాశక్తి-విజయనగరం కోట

9261292612 నంబరుకు మిస్డ్ కాల్ ఇచ్చి చంద్రబాబుకు మద్దతు తెలపాలని టిడిపి నియోజకవర్గ నాయకులు కోరారు. బుధవారం నగరంలోని కోట వద్ద నుంచి మూడు లాంతర్లు, గంటస్తంభం వరకు ఉన్న వ్యాపారులను కలిసి, చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును ఖండించాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఐవిపి రాజు, పట్టణ అధ్యక్షులు ప్రసాదుల లక్ష్మీ వరప్రసాద్, కార్యదర్శి బంగారు బాబు, మండల నాయకులు బొద్దల నర్సింగరావు, కార్యదర్శి గంటా పోలినాయుడు, కరోతి నర్సింగరావు, కంది మురళినాయుడు, భరత్, ఎ.ఎ.రాజు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కళ్లకు కనబడటం లేదా?

మాజీ ఎమ్మెల్యే మీసాల గీత

రాష్ట్రంలో స్కిల్ డెవలప్‌మెంట్ ప్రోగ్రాం వాస్తవాలు ప్రభుత్వానికి కళ్లకు కనబడటం లేదా? అని మాజీ ఎమ్మెల్యే మీసాల గీత ప్రశ్నించారు. బుధవారం స్థానిక ఆర్‌కె డిగ్రీ కళాశాలలో స్కిల్ డెవలప్‌మెంట్ ద్వారా లబ్ధిపొందిన విద్యార్థులతో ఆమె మాట్లాడారు. అనంతరం బాబుతో నేను అనే పోస్ట్ కార్డుపై సంతకాల సేకరణ చేపట్టారు.

త్వరితగతిన సమస్యల పరిష్కారం

కలెక్టర్ నాగలక్ష్మి

ప్రజాశక్తి - లక్కవరపుకోట

జగనన్నకు చెబుదాంలో వచ్చిన అర్జీలను పరిశీలించి, ఆ సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ నాగలక్ష్మి అధికారులను ఆదేశించారు. స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో బుధవారం జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో 78 అర్జీలు వచ్చాయి. ఎక్కువగా పింఛన్లు అందడం లేదని పండుటాకులు మొరపెట్టుకున్నారు. రంగరాయపురం, లచ్చింపేట, పోతంపేట పంచాయతీల నుంచి సర్పంచుల అండదండలతో పంచాయతీ కార్యదర్శి, మండల రిసోర్స్ పర్సన్ సుంకరి వేమన 14వ ఆర్థిక సంఘం నిధులను డ్రా చేసేసి పంచుకున్నారని రంగారాయపురం మాజీ సర్పంచ్ డేగల సాయిలక్ష్మి ఫిర్యాదు చేశారు. శ్రీరాంపురం సమీపంలో ఉన్న మహామాయ టిఎంటి స్టీల్ ఎక్స్ఛేంజ్ పరిశ్రమ నుండి వెదజల్లుతున్న కాలుష్యం కారణంగా ఇక్కడ ప్రజలకు శ్వాస సంబంధిత వ్యాధుల బారిన పడుతున్నారని, పంట పొలాలకు, చెరువులకు, పశువులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని శ్రీరాంపురం గ్రామస్తులు అర్జీ పెట్టుకున్నారు. 1995లో సంతపేట పంచాయతీ నుండి వేరు చేసిన రంగారాయపురం పంచాయతీ సరిహద్దు సమస్యపై పలుమార్లు అధికారులకు తెలిపామని, పరిష్కారం కానప్పటికీ పరిష్కరించినట్లు అధికారుల నుంచి మెసేజ్‌లు వస్తున్నాయని జెడ్‌పిటిసి మాజీ సభ్యులు కరెడ్ల ఈశ్వరరావు ఫిర్యాదు చేశారు. అప్పటినుండి రంగరాయపురం పంచాయతీ అభివృద్ధికి నోచుకోలేదన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న కలెక్టర్ నాగలక్ష్మి

అనంతరం కలెక్టర్ నాగలక్ష్మి మాట్లాడుతూ ఒకే సమస్యపై పలుమార్లు ఫిర్యాదులు వస్తే సంబంధిత అధికారిపై చర్యలు తప్పవన్నారు. అందరి సహకారంతోనే జగనన్నకు చెబుదాం కార్యక్రమం మరింత పటిష్టంగా ముందుకు సాగుతుందన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ , ఆర్‌డిఒ ఎంవి సూర్యకళ, డిఇఒ బి.లింగేశ్వరరెడ్డి , డ్వామా ఎపిడి శారదాదేవి, ఎంపిడిఒ కె.రూపేష్, ఎంఇఒ సిహెచ్ కూర్మారావు, హౌసింగ్ ఎఇ సత్యనారాయణ పాల్గొన్నారు.

16 నుంచి ఇవిఎంల తనిఖీ

ప్రజాశక్తి-విజయనగరం

ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఈ నెల 16 నుంచి ఇవిఎంల మొదటి దశ తనిఖీ చేపడుతున్నట్లు కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. ఈ కార్యక్రమం 20 రోజుల పాటు జరుగుతుందన్నారు. జాతీయ, రాష్ట్ర స్థాయి గుర్తింపు పొందిన రాజకీయ పక్షాలు వారి ప్రతినిధులను నామినేట్ చేయాలన్నారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో రాజకీయ పక్షాల ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫస్ట్ లెవెల్ చెక్‌పై పిపిటి ద్వారా వివరించారు. ఈ కార్యక్రమానికి కెఆర్‌ఆర్‌సి ఎస్‌డిసి సూర్యనారాయణ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని కలెక్టర్ తెలిపారు. పార్టీల ప్రతినిధులు ఐడి కార్డులతో హాజరు కావాలని, వారు హాజరయ్యే సమయాన్ని లాగ్ బుక్ లో నమోదు చేస్తారని తెలిపారు. ఈ ప్రక్రియ మొత్తం వెబ్ కాస్టింగ్ ద్వారా లైవ్‌లో ఎన్నికల కమిషన్ పరిశీలిస్తుందని తెలిపారు. సమావేశంలో జెసి మయూర్ అశోక్, ఎస్‌డిసిలు సూర్యనారాయణ, వెంకటేశ్వరరావు, పద్మలత, దొర, నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.

సామాజిక భవనానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

నగరంలోని 16వ డివిజన్ పరిధి కొణిసివీధి మజపతిరాళ్ల ప్రాంతంలో బుధవారం రూ.40 లక్షలతో సామాజిక భవనానికి డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి శంకుస్థాపన చేశారు. ఈ సమయంలో స్థానికులు మరుగుదొడ్ల సమస్యను ఆయన దృష్టికి తెచ్చారు. వెంటనే స్పందించిన ఆయన ఎనిమిది మరుగుదొడ్ల నిర్మాణానికి చర్యలు చేపట్టాలని అక్కడున్న ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. 38, 39 డివిజన్లలో 40 లక్షల రూపాయలతో ఏర్పాటు చేసిన రహదారులను డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభించారు. 31 డివిజన్లోని సింహాద్రి నగర్ పార్కును కోలగట్ల వీరభద్రస్వామి ప్రారంభించారు. కార్యక్రమంలో మేయర్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ లయ యాదవ్, వైసిపి జోనల్ ఇన్‌ఛార్జులు వివిఎస్ ప్రసాద్, కోలగట్ల కృష్ణారావు, కార్పొరేటర్లు గుజ్జల నారాయణరావు, తొగురోతు సంధ్యారాణి, వింత ప్రభాకర్ రెడ్డి, ఎన్ని లక్ష్మణరావు, రెడ్డి గురుమూర్తి, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత విద్య, వైద్యంతోనే సమానత్వం

విజయనగరంకోట : ఉచిత విద్య, వైద్యంతోనే సమానత్వం ఏర్పడుతుందని డిప్యూటీ స్పీకర్ కోలగట్ల వీరభద్రస్వామి తెలిపారు. రోటరీ - లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక సుజాత కన్వెన్షన్ సెంటర్లో జరిగిన విద్యాభేరి కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. విద్యతోపాటు చిన్ననాటి నుంచే ఉన్నత విలువలు అందించాలన్న సదుద్దేశంతో దేశంలో ఎన్నో సంవత్సరాలుగా లీడ్ ఇండియా సేవలు అందిస్తోందని గుర్తు చేశారు. విజయనగరంలోనూ సంస్థ సేవలు అందించడం ఆనందంగా ఉందన్నారు. అనంతరం నిర్వాహకులు కోలగట్లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో లీడ్ ఇండియా ఫౌండర్ డాక్టర్ ఎంబి సుదర్శన ఆచార్య, జిల్లా కబడ్డీ అసోసియేషన్ అధ్యక్షులు జి.ఈశ్వర్ కౌశిక్, ఎస్.ఎన్ రెడ్డి, నీతా, డాక్టర్ వెంకటేశ్వరరావు, సుబ్బరాజు, సూర్యలక్ష్మి, విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక భవనానికి శంకుస్థాపన చేస్తున్న డిప్యూటీ స్పీకర్ కోలగట్ల

సీతం కళాశాలలో ఎన్‌సిసి ఎంపికలు

ప్రజాశక్తి-విజయనగరం

స్థానిక సీతం ఇంజనీరింగ్ కళాశాలలో విశాఖపట్నం సిటిఆర్ ఎన్‌సిసి లెఫ్టినెంట్ కల్నల్ పల్లవి వర్మ, సుబేదార్ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఎన్‌సిసి ఎంపికలను బుధవారం నిర్వహించారు. బాలురు, బాలికలు 200 మంది పాల్గొనగా రాత పరీక్ష, పరుగు పందెం, ఎత్తు, బరువు, మౌఖిక పరీక్ష, చేతులు, కాళ్ల కదలికల పరిశీలన ఆధారంగా 50 మందిని ఎంపిక చేశారు. లెఫ్టినెంట్ కల్నల్ పల్లవి వర్మ మాట్లాడుతూ ఎన్‌సిసి కోర్సును జెఎన్‌టియు జివి ఆర్23 రెగ్యులేషన్లో పెట్టినట్లు తెలిపారు. ఎంపికైన క్యాడెట్లను సత్య విద్యాసంస్థల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు అభినందించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డి.వి.రామమూర్తి, వైస్ ప్రిన్సిపల్స్ టి.దామోదర్ నాయుడు, సి.హెచ్.వెంకటలక్ష్మి, లెఫ్టినెంట్ ఎం.వరలక్ష్మి, లెఫ్టినెంట్ ఎస్.ప్రశాంత్, సిఎస్ఒ సత్యనారాయణ, పీడీ జె.మహేశ్వరరావు పాల్గొన్నారు.

జ్ఞాపికను అందజేస్తున్న సత్య విద్యాసంస్థల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు

పోలీసు సిబ్బంది ఆర్థిక అవసరాలకే..

కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వసభ్య సమావేశంలో ఎఎస్‌పి

ప్రజాశక్తి-విజయనగరం

పోలీసు సిబ్బంది ఆర్థిక అవసరాలను తీర్చేందుకే కోఆపరేటివ్ క్రెడిట్ సొసైటీని ఏర్పాటు చేసినట్లు ఎఎస్‌పి అస్మా ఫర్హీన్ తెలిపారు. విజయనగరం జిల్లా పోలీసు ఉద్యోగుల కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ సర్వసభ్యుల సమావేశం జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎఎస్‌పి మాట్లాడుతూ తక్కువ వడ్డీతో కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ద్వారా రుణాలను పొందే పోలీసు ఉద్యోగులు తమ పిల్లల చదువులు, వివాహాలు, గృహ నిర్మాణాలు, రిపేర్లు, అత్యవసర వైద్య ఖర్చులు, ఇతర ఆర్థిక అవసరాలను తీర్చుకుంటున్నారని తెలిపారు. దీని ద్వారా 2022-23 సంవత్సరానికి వచ్చిన ఆదాయ, వ్యయాలను, పోలీసు సంక్షేమానికి తీసుకున్న చర్యలను సొసైటీ సభ్యులకు ఆమె వివరించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి షేర్ కేపిటల్‌పై 7.25 శాతం డివిడెంట్‌ను, థ్రిఫ్ట్ డిపాజిట్స్‌పై 3 శాతం వడ్డీని త్వరలో సభ్యుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామన్నారు. పోలీసు ఉద్యోగులు తీసుకున్న సభ్యత్వం, సర్వీసు ఆధారంగా ఇప్పటికే రూ.2.50 లక్షల నుండి 4.50 లక్షలను వ్యక్తిగత రుణాలుగా అందిస్తున్నామన్నారు. సొసైటీ సభ్యుల పిల్లలకు మెరిట్ స్కాలర్‌షిప్‌లను కూడా త్వరలో ఎస్‌పి ఎం.దీపిక చేతుల మీదుగా అందజేస్తామని తెలిపారు. సమావేశంలో సొసైటీని మరింత అభివృద్ధి, ప్రగతి పథం వైపు నడిపించేందుకు సభ్యుల నుండి సలహాలను, సూచనలను స్వీకరించారు. సమావేశంలో ఎఆర్ డిఎస్‌పి యూనివర్స్, ఆర్‌ఐలు ఎన్.గోపాల నాయుడు, బి.రమణమూర్తి, కార్యాలయ పర్యవేక్షకులు ప్రభాకరరావు, కామేవ్వరరావు, కో-ఆపరేటివ్ సెక్రటరీ ఎం.నీలకంఠం నాయుడు, డైరెక్టర్లు ఎస్.రామకృష్ణ, పి.ఈశ్వరరావు, ఎం.విజయచందర్, ఎ.రమణరావు, వై.చిన్నారావు, రామా, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

యువతకు అండగా ప్రభుత్వం

ప్రజాశక్తి-విజయనగరం టౌన్

విద్యార్థులు, యువతకు అండగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతోందని వైసిపి యువజన విభాగం నాయకులు జి.ఈశ్వర్ కౌశిక్ తెలిపారు. బుధవారం నగరంలోని 9, 10 డివిజన్లలో విద్యార్థి, యువజన విభాగాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని చెప్పారు. మన కోసం ఆలోచించే నాయకులను ఎన్నుకున్న నాడే ఉత్తమ సమాజ నిర్మాణం సాధ్యమవుతుందన్నారు. మన జీవితాల్లో వెలుగులు నింపుతున్న ఎమ్మెల్యే కోలగట్లకు, ముఖ్యమంత్రి జగన్‌కు మరోసారి అండగా నిలుద్దామని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో ఆయా డివిజన్ కార్పొరేటర్లు, విద్యార్థి, యువజన విభాగం నాయకులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ఆశా కార్యకర్త మృతి

ప్రజాశక్తి- బొండపల్లి

మృతదేహం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు

స్థానిక పిహెచ్‌సి పరిధిలోని బొండపల్లి ఆశా కార్యకర్తగా పనిచేస్తున్న కెల్ల లక్ష్మీ(45) అనారోగ్యంతో బుధవారం మరణించారు. ఆమె మృతికి ఆశావర్కర్స్ యూనియన్ జిల్లా కమిటీ సంతాపాన్ని తెలిపింది. ఆమె కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేసింది. ఆమె మృతదేహాన్ని సందర్శించిన యూనియన్ నాయకులు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొత్స సుధారాణి మాట్లాడుతూ గత 17 సంవత్సరాలుగా ఆశావర్కర్‌గా పనిచేస్తూ గ్రామంలో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కీలకపాత్ర పోషించిన లక్ష్మీ మరణించడం దురదృష్టకరమన్నారు. పని ఒత్తిడి వల్ల రాష్ట్రంలో అనేక మంది ఆశావర్కర్స్ అనారోగ్యానికి గురై మరణిస్తున్నారన్నారు. వీరికి ప్రభుత్వం పైసా కూడా ఇవ్వకపోవటం వల్ల వారి కుటుంబాలు రోడ్డున పడుతున్నాయని వారికి రూ.10లక్షలు నష్ట పరిహారం, కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇచ్చి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పరామర్శించిన వారిలో యూనియన్ నాయకులు సుధారాణి, గణపతమ్మ, బంగారమ్మ, రామయ్యమ్మ, పైడిరాజు, బొండపల్లి ఆశా వర్కర్లు ఉన్నారు.

దర్యాప్తులో బయట పడుతున్న నకిలీ పట్టాలు?

బొబ్బిలి: పట్టణంలోని ఇందిరమ్మ కాలనీలో నకిలీ పట్టాలపై రెవెన్యూ అధికారులు చేస్తున్న దర్యాప్తులో నకిలీ పట్టాలు బయట పడుతున్నట్లు తెలుస్తోంది. ఇందిరమ్మ కాలనీలో నకిలీ పట్టాలపై ప్రజాశక్తిలో వరుస కథనాలు రావడంతో ఆర్‌డిఒ పి.శేషశైలజ స్పందించి దర్యాప్తు చేయాలని తహశీల్దార్ డోల రాజేశ్వరరావును ఆదేశించడంతో విఆర్వోలతో నాలుగు టీములను ఏర్పాటు చేసి దర్యాప్తు చేస్తున్నారు. రెండు రోజులు జరిగిన దర్యాప్తులో 49 పట్టాలను పరిశీలించగా వీటిలో సుమారు 10 వరకు నకిలీ పట్టాలు ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలుస్తోంది. రెవెన్యూ అధికారులు నకిలీ పట్టాలపై సమగ్రంగా దర్యాప్తు చేయడంతో అక్రమార్కులు గుండెల్లో గుబులు నెలకొంటుంది. రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గకుండా దర్యాప్తు చేస్తే నకిలీ పట్టాలు బయట పడతాయని పట్టణ ప్రజలు అంటున్నారు. రెవెన్యూ అధికారులు సమగ్రంగా దర్యాప్తు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

కషాయాల తయారీపై శిక్షణ

వేపాడ: మండలంలోని పాటూరు యూనిట్ పరిధిలోని ఒబలయ్యపాలెం గ్రామంలో వ్యవసాయ శాఖ ప్రకృతి వ్యవసాయం ద్వారా కషాయాలుపై శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. పొటాషియం లోపానికి జిల్లేడు ద్రావణం, సుడిదోమ నివారణకు తూటికాడ కషాయం, తెగుళ్ల, పురుగు నివారణ, పంట పోషకాల అభివృద్ధికి పలు పత్ర కషాయం తయారు చేసి పంపిణీ చేశారు. రీసోర్స్ పర్సన్ ఈశ్వరమ్మ మాట్లాడుతూ రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మారాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిఆర్‌పి హరీష్, విఒ లీడర్లు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

గుడివాడలో గడపగడపకు...

గజపతినగరం: మండలంలోని గుడివాడలో బుధవారం నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే బొత్స అప్పల నరసయ్య పాల్గొని ఇంటింటికి తిరిగి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే ప్రజలు మళ్ళీ జగన్ ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి గార తవుడు, ఎంపిపి బెల్లాన జ్ఞాన దీపిక, వైసిపి మండల అధ్యక్షులు బూడి వెంకటరావు, నాయకులు కరణం ఆదినారాయణ, బెల్లాన త్రినాథ రావు, మండల సురేష్ పాల్గొన్నారు.

సిబ్బంది తీరు మార్చుకోవాలి

'ప్రజాశక్తి' కథనానికి స్పందన

శృంగవరపుకోట: సిబ్బంది తీరు మార్చుకోవాలని మండల ప్రత్యేకాధికారి సుదర్శన్ దొర హెచ్చరించారు. గురుకులం విద్యార్థినులకు నాణ్యతలేని భోజనం అనే పేరుతో ప్రజాశక్తిలో వెలువడిన కథనానికి బుధవారం స్పందించిన ఆయన గురుకులం పాఠశాల సందర్శించారు. గురుకులంలో విద్యార్థినులతో మాట్లాడి మెనూ ప్రకారం భోజనం శుభ్రంగా వండి పెడుతున్నది లేనిది అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులకు పెట్టే ఆహారం పట్ల అశ్రద్ధ వహిస్తే ఊరుకునేది లేదన్నారు. సిబ్బంది తీరు మార్చుకోవాలని హెచ్చరించారు. అనంతరం గురుకుల వంటశాలను, పరిసరాలను పరిశీలించి మధ్యాహ్నం విద్యార్థినులతో భోజనం చేశారు. గురుకులాలకు వంట సామాగ్రిని, గుడ్లు, కూరగాయలు, ఆకుకూరలు సరఫరా చేస్తున్న వారికి ఫోన్ చేసి నాణ్యమైన సరుకులు పంపిణీ చేయాలని ఫోన్ ద్వారా తెలియపరచారు. ఆయనతో పాఠశాల ప్రిన్సిపాల్ సంధ్య భార్గవి ఉన్నారు.

ఆర్థిక అక్షరాస్యతపై విద్యార్థులకు అవగాహన

వంగర : మండలంలోని కొనంగిపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యత పై ఆంధ్రప్రదేశ్ గ్రామీణ వికాస్ బ్యాంక్ (ఎపిజివిబి) ఆధ్వర్యంలో బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఆర్థిక లావాదేవీలు జరిగేటప్పుడు, సెల్ ఫోన్‌లో ఒటిపిలు వచ్చినప్పుడు ఎలాంటి జాగ్రత్తలు పాటించాలి అనే దానిపై విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం శేఖర్, సర్పంచ్ తాతబాబు, సిఎస్‌బి లక్ష్మణరావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోడ్డుకు ఇరువైపులా జంగిల్ తొలగింపు

వేపాడ: మండలంలోని కరకవలస గ్రామం నుండి జాకేరు గ్రామం వరకు ఉన్న రోడ్డుకు ఇరువైపులా వేపుగా పెరిగిన పిచ్చి మొక్కలను సర్పంచ్ చొరవతో జెసిబిని పెట్టి బుధవారం తొలగించారు. వీటిని తొలగించడం వల్ల పాములు, విష కీటకాలు, రోడ్డుకు ఉన్న మలుపులు వద్ద ప్రమాదాలు జరగకుండా ఉంటాయని సర్పంచ్ తెలిపారు.

అప్రకటిత విద్యుత్తు కోతలు నివారించాలి

నెల్లిమర్ల: నగర పంచాయతి, గ్రామాల్లో అమలు చేస్తున్న అప్రకటిత విద్యుత్ కోతలు నివారించాలని సిఐటియు నాయకులు కిల్లంపల్లి రామారావు డిమాండ్ చేశారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ విద్యుత్ అధికార్లు అప్రకటిత విద్యుత్ కోతలు అమలు చేయడం దారుణమన్నారు. రాత్రి వేళల్లో విద్యుత్ కోతలు అమలు చేసి వృద్ధులు, చిన్న పిల్లలు, రోగులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ధ్వజమెత్తారు. విద్యుత్ కోతలపై వినియోగదారులు సంబంధిత అధికార్లను అడిగితే గరివిడి సబ్ స్టేషన్‌లో నిలుపుదల జరుగుతుందని తమకు సంబంధం లేదని చెప్పడం భావ్యం కాదన్నారు. ఇప్పటికైన అధికార్లు స్పందించి కోతల పై వినియోగ దార్లకు సమాధాన మిచ్చి అప్రకటిత విద్యుత్ కోతలు నివారించాలని లేని పక్షంలో విద్యుత్ బిల్లులు చెల్లించడం జరగదని హెచ్చరించారు.

విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

మెంటాడ: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో బుదవారం పోస్టల్ శాఖ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గజపతినగరం సబ్ డివిజన్ పోస్టల్ ఇన్‌స్పెక్టర్ కె.సాయి కిషోర్ ఆదేశాల మేరకు పోస్టల్ వారోత్సవాలలో భాగంగా 6వ తరగతి నుంచి 9వ తరగతుల విద్యార్థులకు డిజిటల్ ఇండియా ఫర్ న్యూ ఇండియా అనే అంశం పై ఈ పోటీలను నిర్వహించారు. జాతీయ, రాష్ట్ర స్థాయిలో మొదటి, రెండు, మూడు స్థానాలలో నిలిచిన వారికి బహుమతులు ఇస్తామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ, పోస్టల్ సిబ్బంది రేవంత్, పూర్ణిమ, చంటి, సింహాద్రి, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి

పూసపాటిరేగ : మండలంలోని కుప్పెర్ల జాతీయ రహదారిపై బుధవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో పైడి మహేష్ అక్కడక్కడే మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు రహదారి దాటుతుండగా శ్రీకాకుళం నుండి విశాఖపట్నం వైపు వెళుతున్న వాహనం ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు తెలిపారు. మృతుడు అన్నయ్య పైడి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

శ్మశాన వాటికలో బెంచీల ఏర్పాటు

భోగాపురం : మండలంలోని పోలిపల్లి సర్పంచ్ కర్రోతు వెంకటరమణ శ్మశాన వాటికలో బుధవారం బల్లలను ఏర్పాటు చేశారు. కూర్చునేందుకు వీలుగా రెండు స్మశాన వాటికలో 15 బెంచీలను తనవంతు సాయంగా ఏర్పాటు చేశారు. వీటికోసం సుమారు రూ. 50వేలు వెచ్చించినట్లు ఆయన వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో సచివాలయ కన్వీనర్ పతివాడ రామకృష్ణ పాల్గొన్నారు.

ఏర్పాటు చేసిన బల్లలతో సర్పంచ్

సురక్ష.. రోగులకు పరీక్ష

ప్రజాశక్తి- మెంటాడ

జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహణలో లోపాలపై జిల్లా వ్యాప్తంగా విమర్శలు వ్యక్తమవుతున్నా అధికారుల తీరులో మార్పు కనిపించడం లేదు. స్వయానా మంత్రి బొత్స, కలెక్టర్ నాగలక్ష్మి హెచ్చరికలు జారీ చేసినా పరిస్థితి షరామామూలే. మండలంలోని జీటీ పేట గ్రామంలో బుధవారం జరిగిన సురక్ష కార్యక్రమం తీరుతెన్నులే ఇందుకు ఉదాహరణ. మొత్తం 600 మందికి టోకెన్లు ఇచ్చామని, సుమారు 500మందికి పరీక్షలు నిర్వహించామని అధికారులు చెబుతున్నారు. అయితే వాస్తవ పరిస్థితి అందుకు భిన్నంగా కనిపించింది. దాదాపు 300మంది వరకు హాజరైనట్లు తెలుస్తోంది. ఇంకోవైపు, కార్యక్రమం నిర్వహణలో లోపాలు యధాతథంగా కనిపించాయి. బయటి నుంచి పలువురు స్పెషలిస్టులు వస్తారని ప్రచారం చేసినా మొత్తం హాజరైన అయిదుగురు వైద్యుల్లో ఒక్కరే విజయనగరంలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రి నుంచి వచ్చింది. మిగిలిన నలుగురూ మెంటాడ పిహెచ్‌సి, గజపతినగరం సిహెచ్‌సి నుంచి వచ్చినవారే. కాగా, మందులిచ్చిన చోట తోపులాట జరిగినా ఎవరూ నియంత్రించ లేదు. సరైన సౌకర్యాలు లేక రోగులు ఇబ్బంది పడ్డారు. ఇక, వైద్యులు తప్పనిసరిగా తెల్ల కోటు (యాప్రాన్) ధరించాలని మంత్రి బొత్స ఈ నెల 7న గజపతినగరం మండలం పురిటిపెంట ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో ఆదేశించినప్పటికీ జీ టీ పేటలో అది అమలు కాలేదు. దీంతో వైద్యులు ఎవరో సిబ్బంది ఎవరో గుర్తించలేక రోగులు ఇబ్బంది పడ్డారు. పరీక్షలు జరిపే చోట, మందులు ఇచ్చే చోట కుర్చీలు వేసి ఒకరి తర్వాత ఒకరుగా పంపాలని కలెక్టర్ నాగలక్ష్మి పిట్టాడలో ఏర్పాటు చేసిన వర్చువల్ కార్యక్రమంలో ఆదేశించారు. ఆమె సూచనలు అమలు కాలేదు. ఈ కార్యక్రమంపై హంగామా చేయడంతో ఎన్నో ఆశలతో వచ్చిన రోగులు, సాధారణ సేవలు, మందులతో సరిపెట్టడంతో నిరుత్సాహం చెందారు. హాజరు సంఖ్య ఆశించిన స్థాయిలో లేనందున కొందరు వైసిపి శ్రేణులు అప్పటికప్పుడు కొంతమందిని హడావుడిగా తరలించడంతో కార్యక్రమం మమ అనిపించారన్న గుసగుసలు వినిపించాయి. ముందుగా గ్రామాల్లో సర్వే చేసి గుర్తించిన రోగులను కార్యక్రమానికి తరలించడంలో అధికారులు విఫలం అయ్యారు. ఐతే కార్యక్రమాన్ని ఎంపిపి ప్రారంభించారు. ప్రారంభ సమయంలో హంగామా చేసిన అధికారులు, ప్రజా ప్రతినిధులు వెళ్లిన వెంటనే క్యూ కట్టారు.

పిహెచ్‌సిలో రోగులు ఇక్కట్లు

మెంటాడ పిహెచ్‌సిలో వాస్తవానికి ఇద్దరు వైద్యులుంటారు. వీరిద్దరూ జగనన్న సురక్ష కార్యక్రమానికి హాజరు కావడంతో పి హెచ్‌సికి వచ్చిన రోగులు ఇబ్బంది పడ్డారు. వైద్యులు రాకకోసం నిరీక్షించాల్సిన పరిస్థితి దాపురించిందని రోగులు వాపోతున్నారు.

ఆరోగ్యమే మహా భాగ్యం

ప్రజాశక్తి- బొండపల్లి

ఆరోగ్యమే మహా భాగ్యమని, అదే తమ ప్రభుత్వ విధానం అని ఎంపిపి చల్ల చలంనాయుడు అన్నారు. బుదవారం మండలంలోని అంబటివలస గ్రామంలో తహశీల్దార్ ప్రసాద్ రావు ఆధ్వర్యంలో జగనన్న ఆరోగ్య సురక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షులు బొద్దల చిన్నం నాయుడు, వైద్యాధికారి ఝాన్సీ, ఇఒపిఆర్‌డి సిహెచ్ సుగుణాకర్ రావు, సర్పంచ్ సిరుపురపు కసవయ్య, ఎంపిటిసి తాళ్ళపూడి అప్పలనాయుడు, రౌతు శ్రీనువాసరావు, లెంక రమణ, తాళ్ళపూడి అప్పలనాయుడు, రౌతు సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

శృంగవరపుకోట: జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి ఒక్కరికీ సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు అన్నారు. పట్టణంలోని సచివాలయం-3 పరిధి పంచాయతీ కార్యాలయం ఆవరణంలో నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన బుధవారం సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి సండి సోమేశ్వరరావు, జెడ్‌పిటిసి ఎమ్.వెంకటలక్ష్మి, వైస్ ఎంపిపి ఇందుకూరి సుధారాజు, సర్పంచ్ జి.సంతోషికుమారి, ఉప సర్పంచ్ మోపాడ కుమార్, ఎంపిటిసి రామచంద్రరావు, వార్డు మెంబర్లు అడారి సూరిబాబు, భారతి, వశి మాజీ సర్పంచ్ కె.వెంకటరావు, నాయకులు వాకాడ రమణ, జెవిఎస్ ప్రసాద్, రమేష్, ఎంపిడిఒ శేషుబాబు, పంచాయితీ ఇఒ కన్నబాబు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, పంచాయితీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

లక్కవరపుకోట: ప్రజలందరికీ ఉపయోగపడేలా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులను ప్రతి గ్రామంలోనూ నిర్వహిస్తున్నామని ఎంపిపి గేదెల శ్రీనివాసరావు అన్నారు. మండలంలోని లచ్చింపేటలో బుధవారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎంపిపి పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పిహెచ్‌సి వైద్యాధికారులు పీవీ మురళీకృష్ణ, వి శ్రీనివాస్, ఎంపిటిసి భూమిరెడ్డిస్వామి నాయుడు, సచివాలయ కార్యదర్శి సత్యనారాయణ, వైసిపి నాయకులు భూమిరెడ్డి రామారావు, బుడమ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

కొత్తవలస: మండలంలోని దేవాడ సచివాలయం ఆవరణలో బుధవారం ప్రారంభమైన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్సీ ఇందుకూరి రఘురాజు పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ రాష్ట్రాన్ని ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌గా మార్చాలన్న ధృడ సంకల్పంతో వైద్య రంగంలో విప్లవాత్మక మార్పులను తీసుకు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకుని సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలన్నారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సంపూర్ణ పౌష్టికాహార స్టాళ్లను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో జెడ్‌పిటిసి నెక్కల శ్రీదేవి, వైసిపి మండల అధ్యక్షుడు ఒబ్బిన నాయుడు, స్థానిక సర్పంచ్ జి.జయకుమారి, ఉప సర్పంచ్ అప్పలనాయుడు, స్థానిక నాయకుడు రమణ, తహశీల్దార్ పాత్రో, డాక్టర్ సీతల్ వర్మ, పంచాయతీ విస్తరణాధికారి ధర్మారావు, వైద్య సిబ్బంది, సచివాలయ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు.

మెంటాడలో వెలవెలబోతున్న జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం

వేపాడ: మండలంలోని జాకేరులో బుధవారం జరిగిన జగనన్న సురక్షా కార్యక్రమాన్ని ఎంపిపి దొగ్గ సత్యవంతుడు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుద్ధ చిన్నమ్ములు, డాక్టర్ ఏ ధరణి, డాక్టర్ రజిత, డాక్టర్ విజయకుమార్, సి హెచ్‌ఒ ఆంజనేయులు, హెల్త్ సూపర్వైజర్ వెంకట్రావు, ఏఎన్ఎం, ఆశ వర్కర్, సర్పంచుల సంఘం అధ్యక్షుడు ఎన్ వెంకట్రావు, గ్రామ పెద్ద అప్పలనాయుడు, పంచాయతీ కార్యదర్శి ప్రభుదాసు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు

జామి: ప్రజల ఆరోగ్యమే జగనన్న సురక్ష లక్ష్యమని ఎమ్మెల్సీ ఇందుకూరు రఘురాజు అన్నారు. బుధవారం మండలంలోని చింతాడ గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఆవరణలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఆయన సందర్శించారు. గ్రామంలో రికార్డు స్థాయిలో 420 మంది ప్రజలకు చికిత్స అందించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అప్పాన సుబ్రహ్మణ్యం, నాయకులు ముత్యాలనాయుడు, దేవుపల్లి రాము, అల్లు అప్పలనాయుడు, ఎంపిడిఒ సతీష్, వైద్యాధికారులు, పంచాయితీ కార్యదర్శులు, రెవెన్యూ, సచివాలయ, ఐసిడిఎస్ సిబ్బంది, గ్రామ వాలంటీర్లు పాల్గొన్నారు.

డెంకాడ: మండలంలోని పెద్ద తాడివాడలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు ప్రారంభించారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బంటుపల్లి వెంకటవాసుదేవరావు, వైస్ ఎంపిపి పిన్నింటి తమ్మినాయుడు, వైసిపి నాయకులు చిన్న, సర్పంచులు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

నెల్లిమర్ల: జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన గురునాయుడు, పల్లవి, శ్రీలక్ష్మి, సచివాలయం ఉద్యోగి శంకరరావు

డెంకాడ: ఎంపికైన భాను

జాతీయ క్రీడా పోటీలకు ఐదుగురు ఎంపిక

ప్రజాశక్తి - నెల్లిమర్ల

జాతీయ క్రీడా పోటీలకు ముగ్గురు వెయిట్ లిఫ్టర్లు ఎంపికైనట్లు కోచ్ చల్లా రామ బుధవారం తెలిపారు. గోవాలో జరగనున్న 37వ నేషనల్ గేమ్స్‌కి జిల్లాకు చెందిన ఎస్ గురు నాయుడు 55 కేజీల కేటగిరీలో, ఎస్ పల్లవి 64 కేజీ కేటగిరిలో, సిహెచ్ శ్రీలక్ష్మి 81 కేజీ కేటగిరిలో ఎంపికయ్యారన్నారు. ఈ సందర్భంగా జాతీయ పోటీలకు ఎంపికైన వారిని డిస్ట్రిక్ట్ వెయిట్ లిఫ్టింగ్ అసోసియేషన్ ప్రతినిధులు బి.లక్ష్మి, కోచ్‌లు అభినందించారు.

కబడ్డీ పోటీలకు సచివాలయం ఉద్యోగి

అఖిల భారత సివిల్ సర్వీస్ ఉద్యోగుల కబడ్డీ పోటీలకు జరజాపు పేటకు చెందిన సచివాలయం ఉద్యోగి కాళ్ళ శంకరరావు ఎంపికయ్యారు. ఢిల్లీలో ఈ నెల 16 నుంచి జరగబోయే అఖిల భారత సివిల్ సర్వీస్ ఉద్యోగుల కబడ్డీ పోటీలకు రాష్ట్ర సివిల్ సర్వీస్ ఉద్యోగుల తరపున జిల్లా నుంచి మొయిద సచివాలయం ఎడ్యుకేషన్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న కాళ్ళ శంకరరావు ఎంపికయ్యారు. శంకర రావు విజయవాడలో జరిగిన సివిల్ సర్వీస్ ఉద్యోగుల పోటీల్లో ప్రతిభ కనబర్చి జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. జాతీయ పోటీలకు ఎంపికైన శంకరరావును ఎమ్మెల్సీ డాక్టర్ పి. సురేశ్ బాబు, నగర పంచాయతీ వైస్ ఛైర్మన్ సముద్రపు రామారావు, మొయిద, పూతికపేట సర్పంచులు అట్టాడ కృష్ణ, లెంక మంగమ్మ, ఎంపిటిసి పెనుమత్స సంతోష్ బాబు అభినందించారు.

మహిళా కబడ్డీ పోటీలకు భాను

డెంకాడ: ఢిల్లీలో జరగనున్న అఖిల భారత ప్రభుత్వ ఉద్యోగుల మహిళా కబడ్డీ పోటీలకు రఘుమండ జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు కుర్మాన భాను ఎంపికయ్యారు. ఇటీవల విజయవాడ కేంద్రంగా జరిగిన కబడ్డీ ఎంపికలో ఆమె ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపికైంది. ఈమె ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున ప్రాతినిధ్యం వహిస్తారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. సౌభాగ్యలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా భానును తోటి ఉపాధ్యాయులు అభినందించారు.

గ్రామాల్లో 'బాబుతో నేను'

ప్రజాశక్తి - నెల్లిమర్ల

మండలంలోని తంగుడుబిల్లి క్లస్టర్-2, యూనిట్ 7లో బుధవారం టిడిపి నాయకులు బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి వెళ్ళి కరపత్రాలు ద్వారా చంద్రబాబు అరెస్ట్‌పై ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం ఇంచార్జి కర్రోతు బంగార్రాజు, టిడిపి మండల అధ్యక్షులు కడగల ఆనందకుమార్, క్లస్టర్ ఇంచార్జి గేదెల రాజారావు, యూనిట్ ఇంచార్జి పోతల రాజప్పన్న, ఎంపిటిసి చందక చిన్నం నాయుడు, మాజీ సర్పంచ్ కె.వెంకటరమణ, కార్యకర్తలు పాల్గొన్నారు. **గుర్ల:** రాష్ట్రంలో జరుగుతున్న అరాచక పాలన గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరించాలని రాష్ట్ర బీసీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ వెన్నె సన్యాసినాయుడు అన్నారు. బుధవారం ఆయన తెట్టంగి, పొలాయ వలస, పల్లిగండ్రేడు గ్రామాలలో బాబుతో నేను కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా ఇంటింటికి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇంచార్జి, నియోజకవర్గ ఐటిడిపి అధ్యక్షులు నాగులపల్లి నారాయణరావు, గ్రామ టిడిపి అధ్యక్షులు గేదెల లక్ష్మునాయుడు, బెల్లాన సత్యనారాయణ, జమ్ము చిన్నప్పలనాయుడు, పల్లిగండ్రేడు గ్రామ కార్యకర్తలు, పాల్గొన్నారు. **భోగాపురం:** ప్రభుత్వ అవినీతికి అంతులేకుండా పోయిందని టిడిపి మండల అధ్యక్షులు కర్రోతు సత్యనారాయణ అన్నారు. చంద్రబాబు అరెస్టు నిరసిస్తూ తీర ప్రాంతమైన చేపల కంచెరు పంచాయతీలో బుధవారం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీసీ సెల్ కార్యదర్శి అరజల్ల ఎర్రోడు తాత, ఓదూరు నరసింహులు, అరజల్ల నరేష్ పాల్గొన్నారు. **గరివిడి:** చంద్రబాబుకు ప్రతి ఒక్కరూ అండగా నిలుద్దామని నియోజకవర్గ ఇంఛార్జి కిమిడి నాగార్జున అన్నారు. బాబుతో నేను కార్యక్రమంలో భాగంగా బుధవారం సాయంత్రం గరివిడి మండలం కోడూరులో ఇంటింటికీ వెళ్లి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు పైల బలరాం, సారేపాక సురేష్ బాబు, మహంతి రమణ మూర్తి, వెంపడాపు రమణమూర్తి, యలకల వెంకు నాయుడు, అడపా సూర్యనారాయణ, ఆకుల లక్ష్మణ రావు, మీసాల గణపతిరావు, గొట్టిముక్కల సత్తిరాజు, గంట్యాడ సంతోష్, మండల అప్పలనాయుడు, కోట శ్రీను, రమణ, గుసిడి రామరావు, యలకల పెద్ద ఎంకు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

ప్రజాశక్తి- మెంటాడ

ఉపాధి హామీకి బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని జిల్లా కౌలు రైతు సంఘం సహాయ కార్యదర్శి రాకోటి రాములు అన్నారు. స్థానిక మండల కాంప్లెక్స్ ఆవరణలో ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాలవద్ద వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో బుధవారం ధర్నా నిర్వహించారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి హామీ పథకానికి నిధులు కేటాయింపుల్లో కేంద్ర ప్రభుత్వం కోతలు కోస్తూ వేతనదారులకు అన్యాయం చేస్తోందన్నారు. లోతుగెడ్డ పంచాయతీ కొండపర్తి సమీపంలో బ్రిడ్జి నిర్మాణం చేపట్టి విశాఖ జిల్లా అనంతగిరి మండలం గరుగుబిల్లి పంచాయితీ తదితర గ్రామాలకు రహదారి సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు. ఆంద్ర రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాలను మండల పరిషత్ సీనియర్ అసిస్టెంట్ సుధాకర్ పట్నాయకు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి బోను కృపారావు, గిరిజన సంఘం మండల కార్యదర్శి తామారాపల్లి సోములు, మహిళా సంఘం మండల నాయకులు సిహెచ్ కృష్ణ వేణి పాల్గొన్నారు. **రామభద్రపురం:** ఉపాధి హామీ పథకాన్ని పటిష్టంగా అమలు చేసి, వేతనదారుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సిఐటియు ఆధ్వర్యంలో వేతన దారులు ఆ పథక ఎపిఒకు బుధవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ వేతన దారులు కృష్ణ, ఈశ్వరరావు, రమణ, బంగారమ్మ పాల్గొన్నారు.

దత్తిరాజేరు: ఉపాధి హామీ పథకం పకడ్బందీగా అమలు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఎంపిడిఒకు బుధవారం వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి జి శ్రీనివాస్, మండల నాయకులు సిహెచ్ సుందర్రావు, సిహెచ్ గురువులు తదితరులు పాల్గొన్నారు.

రోబో తయారీపై వర్క్‌షాప్

గరివిడి : స్థానిక అవంతీస్ ఇంజనీరింగ్ కాలేజీలో బుధవారం ఉదయం బి.టెక్ విద్యార్థులకు 'రోబో కపులర్ ప్రైవేట్ లిమిటెడ్' ఆధ్వర్యంలో మాట్లాడే రోబో తయారీ పై వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సాంకేతిక వర్క్‌షాప్ మూడు రోజులు పాటు కొనసాగుతోందని కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ వి. జాషువ జయప్రసాద్ తెలిపారు. మాట్లాడే రోబో తయారు చేయడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ప్రముఖ పాత్ర వహిస్తుందన్నారు. దీని ప్రోగ్రామింగ్‌కి ఎంబెడెడ్ సిని, ప్రిలోడింగ్ డేటా సెర్చింగ్‌కి ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌ను ఉపయోగిస్తారని తెలిపారు. ప్రస్తుతం తయారు చేస్తున్న రోబో వై- ఫై ఆధారంగా పనిచేస్తుందన్నారు. క్లౌడ్ సర్వర్ ఆధారంగా కూడా పనిచేస్తుందన్నారు. కంప్యూటర్, ఎలక్ట్రానిక్స్ వంటి రంగాల్లో వచ్చిన విప్లవాత్మకమైన సాంకేతిక మార్పులకు అనుగుణంగా విద్యార్థులు అర్థం చేసుకోవడం లోనూ, ఉపయోగించడంలోను ఈ వర్క్‌షాప్ ఎంతగానో దోహదం చేస్తుందన్నారు. ఈ వర్కషాప్‌లో విద్యార్థులకు రోజుకు ఉదయం 3 గంటలు థియరీ, మధ్యాహ్నం 3 గంటలు ప్రయోగాత్మక శిక్షణ ఇస్తారని తెలిపారు.

ఎఫ్ఆర్‌సి రద్దు చేయాలి

ప్రజాశక్తి- బొబ్బిలి

అంగన్వాడీ కేంద్రాలలో గర్భిణులు, బాలింతలకు ఎఫ్ఆర్‌సి యాప్‌తో సరుకులు ఇవ్వకుండా సంతకాలతో ఇవ్వాలని కోరుతూ బుధవారం సచివాలయాల్లో అంగన్వాడీలు లక్ష్మి, శ్రీవిద్యా, శ్రీదేవి, తదితరులు వినతి పత్రాలు అందజేశారు. ఎఫ్ఆర్‌సి యాప్‌తో సరుకులు ఇవ్వడం కష్టంగా ఉందన్నారు. ఒకొక్కసారి నెట్వర్క్ లేక యాప్ పని చేయడం లేదన్నారు. యాప్‌ను రద్దు చేసి సంతకాలతో సరుకులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

IN THE HONOURABLE COURT OF THE SENIOR CIVIL JUDGE AT VIZIANAGARAM
I.P.16/2023

Between:-
Pulagam Rama Venkata Durga Prasad Reddy .....PETITIONER
And:
Malla Harish Rama Venkata Naga Santosh kumar and others. ....RESPONDENTS

NOTICE TO RESPONDENT NO.2 TO RESPONDENT No.8

Hearing date: 20-10-2023.

1. Pitta chaitanya, S/o P.V.Ramana babu, R/o. near pydithallamma temple, Pradeep nagar, Vizianagaram District, Ph.no.9703320777.
2. Pydi Veeravenkata Srinivasarao Boddu, R/o. Excise office opposite house, pradeep nagar, Vizianagaram District, ph.no.9704399929.
3. Jammu Narayanarao, R/o. Bhupalaraja puram, Dattirajeru Mandal, Vizianagaram District, Ph.no. 9912691731.
4. Yeswanth kumar. killari, S/o. krishna Apparao killari, R/o. padmavathi nagar, 3rd line Vizinagaram District, Ph.no. 7032347337.
5. Chanukya varma Namburi, S/o. Namburichittiraju, R/o puvvada school opposite road 4th line Vizianagaram District, Ph.no.7013581938
6. KuppilipavanvenkatsaiDurga, R/o. near R&B Guest house, Vivekananda colony, Vizianagaram, Ph.no.6303671147
7. Thanavarupu SaiKrishna, R/o. near R&B Guest house road, Bobbadi peta, Vizianagaram, Ph.no.9063936329.

ఇందు మూలముగా పైన తెలిపిన ప్రతివాదులందరికీ తెలియజేయునది ఏమనగా విజయనగరం జిల్లా మరియు విజయనగరం టౌన్, ప్రదీప్‌నగర్, కార్తీకేయ ఎన్‌క్లేవ్, H.No.103 కాపురస్తులు పులగం వీరరాఘవరెడ్డి సూర్యనారాయణ గారి కుమారుడు పులగం రామవెంకట దుర్గాప్రసాద్ రెడ్డి గారు తనకున్న అప్పులు చెల్లించశక్తి లేని వాడనని తీర్పు చేయమని మరియు పైన తెలిపిన ప్రతివాదుల నుండి రక్షణ కల్పించమని శ్రీ సీనియర్ సివిల్ జడ్జి కోర్టు, విజయనగరంలో I.P.No.16/2023 పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనను ఎటువంటి అభ్యంతరములు, ఆక్షేపణలు వున్న యెడల స్వయముగా గాని లేదా వకీలు గారి ద్వారా గాని **తే 20-10-2023 దిన ఉదయం గం|| 10-30 ని||** పైన తెలిపిన కోర్టులో హాజరు కావలెనని, లేని పక్షంలో శ్రీ కోర్టువారు పరోక్షంగా తీర్మానించడమగునని ఈ ప్రకటన ద్వారా నోటీసుగా తెలియజేయుచున్నాము.

B.DEEPIKA,
P.KARUNAKAR,
Advocates for the petitioner,
VIZIANAGARAM
Mobile No. 8125158361.

నిధుల అక్రమాలపై చర్యలు తీసుకోండి

ప్రజాశక్తి- బొబ్బిలి

మెప్మాలో ఎల్ఎల్ఎఫ్ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని సమగ్ర దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని పాత సిఆర్‌పి డి.ఆదిలక్ష్మి కోరారు. సిఐటియు కార్యాలయంలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ 2018లో 17 గ్రూపులతో ఎస్.ఎల్.ఎఫ్ ఏర్పాటు చేసి 17 గ్రూపుల నుంచి రూ.1700 ఎస్ఎల్ఎఫ్ ఖాతాకు జమ చేసినట్లు ఆమె చెప్పారు. మున్సిపల్ ఎన్నికల తర్వాత రాజకీయ ఒత్తిడితో తనను సి.ఆర్.పి బాధ్యతలు నుంచి 2021 జూలైలో తొలగించారన్నారు. తనను తొలగించిన వెంటనే తీర్మానం బుక్, బ్యాంక్ పాసు బుక్ తీసుకున్నారన్నారు. ఎస్.ఎల్.ఎఫ్ నిధులు రూ.54వేలు నిల్వతో అధికారులకు అప్పగిస్తే రెండేళ్ల తర్వాత నిధులు లేవని తనను వేధిస్తున్నారని ఆమె కన్నీరు పెట్టుకున్నారు. తనను తొలగించినప్పటి నుంచి తీర్మానం, బ్యాంక్ పాసు పుస్తకం అధికారులు దగ్గర ఉంటే తనపై నింద వేయడం అన్యాయమని అన్నారు. నిధులు దుర్వినియోగంపై సమగ్ర దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు.

ఆదిలక్ష్మిను వేధించడం అన్యాయం

ఎస్ఎల్ఎఫ్ నిధులు దుర్వినియోగంతో సంబంధం లేని ఆదిలక్ష్మిను వేధించడం అన్యాయమని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు పి.శంకరరావు అన్నారు. ఆదిలక్ష్మితో కలిసి ఆయన మాట్లాడుతూ గతంలో సిఆర్‌పిగా పని చేసిన ఆదిలక్ష్మిను 2021లో తొలగించి ఇప్పుడు డబ్బులు గురించి అడగడం అన్యాయమన్నారు. ఎస్.ఎల్.ఎఫ్ ఖాతాలో రూ.54వేలు నిల్వతో అప్పజెప్పితే ఆ డబ్బులు మెప్మా అధికారులు, అధికార పార్టీ నేతలు తినేసి ఇప్పుడు ఆదిలక్ష్మిపై తప్పు నెట్టడం అన్యాయమన్నారు. డ్వాక్రా మహిళలు నుంచి మహిళా మార్ట్, ఎస్.ఎల్.ఎఫ్, టి.ఎల్.ఎఫ్ పేరుతో అక్రమంగా డబ్బులు వసూలు చేస్తున్నారని చెప్పారు. మెప్మా అక్రమాలపై సమగ్ర దర్యాప్తు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆదిలక్ష్మి గ్రూపులో అక్రమాలపై లెక్క తేల్చాలన్నారు.

భయం గుప్పెట్లో రోడ్డు పక్క గ్రామాలు

ప్రజాశక్తి- బొబ్బిలి

గ్రామస్తులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

పారాది వంతెన పాడైపోయిన తరువాత భారీ వాహనాలు పినపెంకి, కారాడ మీదుగా బొబ్బిలి వస్తున్నాయని దీని ద్వారా రోడ్డు పక్కల ఉన్న గ్రామాల ప్రజలు భయాందోళన చెందుతున్నారని సిపిఎం పట్టణ, మండల కార్యదర్శులు పి. శంకరరావు, ఎస్.గోపాలం అన్నారు. అధిక బరువు వల్ల కారాడ నుండి గొల్లపల్లి వరకు రోడ్లు అడుగు లోతుకు కూరుకుపోయి మొత్తం రోడ్డు పాడైపోయయన్నారు. ఆ రోడ్లను బుధవారం వారిద్దరూ పరిశీలించారు. కారాడ గ్రామం మధ్యలో రోడ్డు చాలా పెద్ద గొయ్యి ఏర్పడిందని రోడ్డు పక్క ఇల్లులు ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళన వ్యక్తం చేస్తున్నారని చెప్పారు. ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా పారాది కొత్త బ్రిడ్జి నిర్మించకపోవడం ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. ఈ గ్రామాలతో పాటు బొబ్బిలిలో పూల్‌బాగ్ రోడ్డు, గొల్లపల్లి రోడ్డులో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు భయపడుతున్నారన్నారు. దుమ్ము, ధూళి విపరీతంగా పెరిగి అనారోగ్యం పాలు అవుతున్నారన్నారు. పారాది కొత్త బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఉమ్మి తడి పనులు మాని ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడొద్దని హెచ్చరించారు.

బాలికలు అన్ని రంగాల్లోనూ రాణించాలి

ప్రజాశక్తి - గుర్ల

బాలికలు నైతిక విలువలతో కూడుకున్న విద్యను అభ్యసించడంతో పాటు అన్ని రంగాల్లోనూ రాణించాలని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ ఛైర్మన్ కేసలి అప్పారావు అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవం సందర్భంగా మండలంలోని పాలవలస జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఒక లక్ష్యం ఏర్పరచుకొని వాటిని సాధించే దిశగా ప్రణాళికలు రూపొందించుకొని విద్యను అభ్యసించాలన్నారు. సోషల్ మీడియాకు, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలని సూచించారు. తల్లిదండ్రులు కన్న కలలను నెరవేర్చాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం బాలికలు విధ్య కోసం అధిక నిధులు మంజూరు చేస్తుందని, పాటశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. వీటిని ఉపయోగించుకుని బాలికలు అభివృద్ధి చెందాలని తెలిపారు. బాలికలు భద్రత కోసం,రక్షణ సంరక్షణ కోసం అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు కే.సుందరమ్మ, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు. **గరివిడి:** బాలికల ఉజ్వల భవితకు విద్యార్థి దశ ఎంతో కీలకమని, ఎంఇఒ రామారావు అన్నారు. అంతర్జాతీయ బాలిక దినోత్సవం పురస్కరించుకొని న్యూఢిల్లీకి చెందిన కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సహకారంతో, బెజ్జిపురం యూత్ క్లబ్ ఆధ్వర్యంలో గరివిడి కస్తూరిబా గాంధీ బాలికా విద్యాలయంలో బాలికల హక్కులపై బుధవారం అవగాహన సదస్సు నిర్వహించారు. కెజిబివి అధికారిని ధనలక్ష్మి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో బాలికల హక్కుల, రక్షణ, బాల్యవివాహాల నిషేధం, తదితర అంశాలపై విద్యార్థులకు వివరించారు. బాలికలు ఎదుర్కొనే సవాళ్లను పరిష్కరిం చడం, బాలికల సాధికారతను ప్రోత్సహిం చడం, వంటి అంశాలపై అంతర్జాతీయ బాలిక దినోత్సవం సందర్భంగా దృష్టి సారించవలసిన అవసరం ఉందని వక్తలు అన్నారు. ఈ సందర్భంగా వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన బాలికలకు బహుమ తులను అందజేశారు. **రామభద్రపురం:** బాలికల జీవితాలు ఆనందం మయంతో అభివృద్ధిపదంలో ముందుకు సాగటానికి వారి భద్రత, సంరక్షణ, భరోసా కల్పించాల్సిన అవసరం సమాజంపై ఉందని రోటరీ క్లబ్ అధ్యక్షులు జెసిరాజు అన్నారు. బుధవారం నాయుడువలసలో అంతర్జాతీయ బాలి కల దినోత్సవ సందర్భంగా రోటరీ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బాలికలను పుట్టనిద్దాం, బ్రతకనిద్దాం, చదవనిద్దాం అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డి వేణు, రవి కుమార్, కృష్ణంనాయుడు, శివిన్నాయుడు తదితరులు పాల్గొన్నారు.